క్లుప్తంగా

నేషనల్ గ్రీన్ కోర్ బ్యానర్ ఆవిష్కరణ



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జి.సిగడాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలో నేషనల్ గ్రీన్ కోర్ బ్యానర్‌ను ప్రధానోపాధ్యాయుపు పి.వి.నర్సింహంమూర్తి, ఎన్‌జీసీ పొందూరు, జి.సిగడాం క్లస్టర్ కోఆర్డినేటర్ పూజారి హరిప్రసన్న బుధవారం ఆవిష్కరించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కుప్పిలి రవి కుమార్ పట్నాయక్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా సినీ హీరో నాగార్జున పుట్టినరోజు


కేక్‌ను కట్ చేస్తున్న అభిమానులు

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం జిల్లా అక్కినేని అభిమానుల ఆధ్వర్యంలో సినీ హీరో నాగార్జున పుట్టినరోజును నగరంలోని కిన్నెర థియేటర్‌లో నిర్వహించారు. నాగార్జున అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ యువనేత మెంటాడ స్వరూప్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సేవా కార్యక్రమాలు చేయడంలో అక్కినేని అభిమానులు ముందంటారన్నారు. కిన్నెర థియేటర్ యాజమాన్య ప్రతినిధులు, నాగార్జున అభిమానులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ


ఎరువులను తీసుకెళ్తున్న రైతులు

జి.సిగడాం: ముషినివలస రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు బుధవారం రాయితీపై విత్తనాల పంపిణీ చేపట్టారు. సర్పంచ్ చందక శారద, వైఎస్సార్‌సీపీ నాయకులు చందక సతీష్, దమరసింగి ఆదినారాయణ, ఈశ్వరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ కుమరాపు సుగణాకర రావు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి


మాట్లాడుతున్న ఎంఈవో పున్నయ్య

ఎచ్చెర్ల క్యాంపస్: పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించాలని ఎంఈవో కె.పున్నయ్య అన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని స్పోర్ట్సు కాంప్లెక్స్‌ను బుధవారం సందర్శించి మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయులకు స్పోర్ట్సు కాంప్లెక్స్‌తో అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. పాఠశాలల యానిట్‌గా విద్యార్థులకు ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడు మొజ్జాడ వెంకట రమణ, స్పోర్ట్సు కాంప్లెక్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.సూరిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కామయ్య పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా


జాబితాను పరిశీలిస్తున్న వేణుగోపాలరావు

జి.సిగడాం: ఓటర్ల జాబితా పక్కాగా తయారీ చేసేందుకు గ్రామస్థాయిలో నియమించిన బూత్ లెవల్ అధికారులు కృషి చేయాలని మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన బీఎల్‌వోలు తయారు చేసిన జాబితాను బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. మరణించిన వారి ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల చేర్పుపై ఆరా తీశారు. ఓటర్ల నుంచి అభ్యంతరాలు ఉంటే వాటిని పరిష్కరించాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు పొట్నూరు సురేష్‌కుమార్, రాజారమేష్ తదితరులున్నారు.

సన్మానం..

శ్రీకాకుళం అర్బన్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నగరంలోని బలగలో రెడ్డి చిరంజీవి తనయుడు రెడ్డి శివనారాయణ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారులు క్రీడల్లో రాణించేలా చూడాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. డీఎస్‌ఏ బాస్కెట్‌బాల్ కోచ్ గాలి అర్జునరావురెడ్డిని సత్కరించారు. మాధవరం వెంకటేశ్వర్లు, చిట్టి నాగభూషణం, సాధు వైకుంఠరావు, బలగ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీడీపీ నేత కవ్వింపు చర్యలు!

- వివాదాస్పద స్థలంలో స్తంభాలు తొలగింపు


వివాదాస్పద స్థలంలో స్తంభాలు తొలగించిన దృశ్యం

రణస్థలం: మండల కేంద్రంలో సీఐ కార్యాలయం వెనుక సర్వే నంబర్ 2–1లో 13 సెంట్ల వివాదాస్పద స్థలం గ్రామ కంఠానికి చెందినదని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులదని తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ ఇటీవల లేఖ రూపంలో బదలాయించారు. ప్రభుత్వానికి, పిన్నింటి నాగభూషణమ్మకు సంబంధించి ఈ స్థలంపై న్యాయస్థానంలో కేసు నడుస్తోంది. టీడీపీ నాయకుడు డీజీఎం ఆనందరావుకు ఎటువంటి సంబంధం లేదని న్యాయస్థానం తీర్పు ప్రకారం రెవెన్యూ అధికారులు తెలియజెప్పారు. ఈ క్రమంలో బుధవారం టీడీపీ నాయకుడు ఆనందరావు తన అనుచరులతో వివాదాస్పద స్థలంలో పాతిఉంచిన ఫెన్సింగ్ స్తంభాల న్నింటిని బలవంతంగా తొలగించారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించేలా కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. తన కుటుంబ మహిళలను, అనుచరులతో ఆ స్థలంలో రెండు గంటలపాటు వీరంగం సృష్టించేలా వ్యవహరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో నాగభూషణమ్మ కుమారుడు సత్యంనాయుడు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆ సమయంలో మహిళలంతా నానా దుర్భాషలాడుతూ సత్యంనాయుడుపై దాడిచేసేలా మీదుగా వచ్చారు. దీంతో ఆయన జె.ఆర్.పురం పోలీసులను ఆశ్రయించగా పోలీసులు వచ్చి పరిస్థితిని సద్దుమణించారు. ఈ విషయాన్ని ఎస్సై జి.రాజేష్ వద్ద ప్రస్తావించగా రెవెన్యూ, పంచాయతీ అధికారులు వివాదాస్పద స్థలంలోకి ఎవరు రావద్దని ఫిర్యాదు రూపంలో తెలియజేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి వారైన శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా చర్యలు చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: క్షేత్రస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు క్యాడర్ పనిచేయాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. కొంగరాం, పొన్నాడ, బొంతలకోడూరు గ్రామాల్లో బుధవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామ వలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి అర్హునికీ ఓటు హక్కు ఉండేలా దృష్టిపెట్టాలన్నారు. నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టీడీపీ నాయకులు తప్పుడు ఓట్లు చేర్పించే ప్రయత్నం చేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించాలని సూచించారు. సాంకేతిక లోపాలతో ప్రభుత్వ పథకాలు అందక పోతే వారికి అందేలా చర్యలు తీసు కోవాలన్నారు. బూత్ లెవల్‌లో పార్టీ బలోపేతం చేయాలని అన్నారు. సమావేశంలో జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, మండల విప్ బగ్గు రాజారావు, మండల యువత అధ్యక్షుడు కొత్తకోట సూర్యారావు, సర్పంచ్‌లు పంచిరెడ్డి రాంబాబు, నేతింటి యమున, గుండ భాగ్యశ్రీ, ఎంపీటీసీ సభ్యుడు మాదుగుల జగదీష్ పాల్గొన్నారు.

పశువుల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి


పాడి రైతుతో మాట్లాడుతున్న డాక్టర్ లావణ్య

లావేరు: పాడి పశువుల పెంపకంలో రైతులు సరైన జాగ్రత్తలు పాటించాలని బెజ్జిపురం పశువైద్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జి.లావణ్య అన్నారు. గుమడాం గ్రామంలో పాడి పశువుల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, వ్యాధులు, వాటి నివారణ చర్యలపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. పశువులకు వ్యాధులు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గ్రామాల్లో ఉండే వెటర్నరీ అసిస్టెంట్లకు తెలియజేయాలన్నారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలను విధిగా వేయించాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ముప్పిడి శ్రీరాములు, వెటర్నరీ అసిస్టెంట్ బి.రమేష్ పాల్గొన్నారు.

నేత్ర శస్త్ర చికిత్సలకు తరలింపు


శస్త్రచికిత్సలకు తరలి వెళ్తున్న వృద్ధులు

రణస్థలం: పోషకాహారం లోపంతో నడివయస్సు వారికి దృష్టిలోపం వస్తుందని నేత్ర వైద్యురాలు ఎస్.కల్యాణ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది వృద్ధులను నేత్ర చికిత్సల నిమిత్తం శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి బుధవారం తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స కోసం శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. వీరికి వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందజేసి మందులు, కళ్లద్దాలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ ఏడాదిలో మొత్తంగా 305 మందికి నేత్ర చికిత్సలు చేయించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు రామారావు, సోమేష్ ఉన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు


వీధి దీపాలకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

లావేరు: పెదలింగాలవలస గ్రామంలో పాడైన వీధి దీపాలకు బుధవారం మరమ్మతులు చేపట్టారు. సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టరు అప్పలనాయుడు పర్యవేక్షణలో సిబ్బందితో పనులు చేయించారు. అలాగే పారిశుద్ధ్య పనుల్లో భాగంగా కాలువలు, వీధుల్లో పేరుకుపోయిన చెత్తను కార్మికులతో తొలగించారు. స్థానిక నాయకులు వాళ్లే పెదదాలినాయుడు, మీసాల నారాయణరావు, పతివాడ గురునాయుడు, బోగి వెంకటరమణ, తరగొప్పుల శ్రీనివాసరావు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు లక్ష్మణరావు


మాట్లాడుతున్న లక్ష్మణరావు

హిరమండలం: వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతోనే ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు అన్నారు. స్థానిక ప్రేమసాయి వృద్ధాశ్రమాన్ని బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ ఆశ్రమం ఆదర్శంగా ఉందన్నారు. ఆశ్రమవాసులు నిరంతరం భగవాన్ నామస్మరణ చేస్తూ జీవనం కొనసాగించాలని సూచించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర స్థాయి యువజన సమ్మేళనం విశాఖపట్టణంలో నిర్వహించనున్నామన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి యువత, భక్తులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులకు సేవచేయడానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి సేవాదళ్ సభ్యులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ వృద్ధాశ్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం అధ్యక్షుడు అంధవరపు అప్పాయి, సమన్వయకర్త సాయిబాబా, సభ్యులు చంటి మాస్టర్, గోవిదం శర్మ, మేనేజర్ జయరామ్, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

పోలాకి: మండలంలోని తలసముద్రంలో ప్రభోద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించన శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల పోస్టర్‌ను బుధవారం పోలాకి ఎస్‌ఐ వి.సత్యనారాయణ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 6వ తేదీ నుంచి 15 వరకు జరిగే ఈ కార్యక్రమానికి ఆహ్వాన కమిటీ ఏర్పాటు, ఊరేగింపు అనుమతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక స్థానిక కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

త్రిపుర సుందరీదేవికి ప్రత్యేక పూజలు


అమ్మవారి సారెను ఊరేగిస్తున్న భక్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రావణ పౌర్ణమి సందర్భంగా తమ్మినాయుడుపేట గ్రామంలోని అసిరితల్లి సమేత లలితా త్రిపుర సుందరీ దేవి ఆలయంలో బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సారె ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు, ధర్మకర్త శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సుడా కార్యదర్శి


కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సుడా కార్యదర్శి లక్ష్మి

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను కలెక్టర్ కార్యాలయంలో సుడా కార్యదర్శి ఎం.వి.లక్ష్మి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె శుక్రవారం సుడా కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం నుంచి బదిలీపై వచ్చి ఇక్కడ విధులు నిర్వహిస్తారు.

ఉపాధ్యాయినికి సత్కారం


లలితారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

జి.సిగడాం: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న లలితారెడ్డిని ప్రిన్సిపాల్ ఉషారత్నంకుమారి, సిబ్బంది బుధవారం సత్కరించారు. ఈమె తెలుగు భాషపై వివిధ పుస్తకాలను రాసి రాష్ట్రస్థాయిలో అవార్డు పొందించిన సందర్భంగా సత్కరించి అభినందించారు.

అన్నసమారాధన

బూర్జ: మండలంలోని లచ్చయ్యపేట నీలమణి దుర్గ అమ్మవారి సన్నిధి వద్ద బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించినట్లు వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సూరపు ఉదయకుమార్ తెలిపారు. అమ్మవారిని పుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు లింగరాజు ఉపేంద్ర ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ నెల 28న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

'హెల్పింగ్ హ్యాండ్స్'కు అవార్డు


అశోక్ అవార్డుందుకుంటున్న శ్రీధర్

హిరమండలం: భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా హిరమండలం హెల్పింగ్ హ్యాండ్స్ సోసియేషన్ చేసిన సేవలను గుర్తించారు. ఈ మేరకు 'అశోక్' అవార్డును సంస్థ అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు

ముద్దాడ పాఠశాలలో రక్షా బంధన్ వేడుకలు


ఎచ్చెర్ల క్యాంపస్: ఎంపీపీ చిరంజీవికి రాఖీలు కడుతున్న విద్యార్థినులు


ఎచ్చెర్ల క్యాంపస్: వీసీ వెంకటరావుకి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎంపీపీ మొదలవలస చిరంజీవి పాల్గొనంగా.. విద్యార్థులు రాఖీలు కట్టారు. సర్పంచ్ ముద్దాడ శంకర్, నాయకులు బెండు రామారావు పాల్గొన్నారు.

రాఖీ కట్టిన బ్రహ్మ కుమారీలు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో వీసీ నిమ్మ వెంకటరావుకి ప్రజాహిత బ్రహ్మకుమారీ ప్రతినిధులు రాఖీ కట్టారు. రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరోగ్య వంతమైన సమాజంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని వీసీ అన్నారు.

రాఖీల పంపిణీ

గార: అన్నాచెల్లెళ్ల బంధాలకు రాఖీ ప్రతీక అని కె.మత్స్యలేశం సర్పంచ్ బి.లలిత అన్నారు. స్థానిక బుద్ధా పాఠశాలలో గురువారం రాఖీ పర్వదినం నేపథ్యంలో రాఖీలు, మిఠాయిలను బుధవారం పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ బుద్ధా ఎర్రన్న మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల మధ్య ఆప్యాయతలు, అనురాగాలు బలపడేందుకు రాఖీ పండగ దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు, గ్రామంలోని యువతులకు ఉచితంగా రాఖీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళింగపట్నం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్, కృష్ణవేణి, లక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


గార: రాఖీలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ లలిత

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

జి.సిగడాం: ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ పంటలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చుని జిల్లా రిసోర్సుసెంటర్ వ్యవసాయశాఖ అధికారులు వై.సూర్యకుమారి, వై.శారద అన్నారు. చెట్టుపొదిలాం గ్రామంలో 'పొలం పిలుస్తోంది'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పొలాల్లో పంటలను వేసుకునే ముందు వ్యవసాయ శాఖాధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, తక్కువ పెట్టుబడితో అధిక రాబడులు సాధించే దిశగా పంటలను సాగుచేసుకోవాలని సూచించారు. వరి సాగులో ఎక్కువగా కాలిబాటలు వేసుకుంటే దుబ్బు ఎదుగుదలతోపాటు పంట దిగుబడి బాగుంటుందన్నారు. అన్ని పంటల కంటే మొక్కజొన్న సాగు చేసుకుంటే పెట్టబడి తక్కువ, నీరు కూడా పెద్దగా అవసరం ఉండదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూపతి సురేష్‌కుమార్, ఏవో ప్రియాంక, అగ్రికల్చర్ అసిస్టెంట్లు బొడసింగి రాణి, అంపోలు అనూష, సింహాద్రి హరికృష్ణ ఉన్నారు.

సమాజ సేవ చేస్తా

- లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్


మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్

శ్రీకాకుళం అర్బన్: లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడిగా సమాజ సేవ చేస్తానని పొన్నాడ రవికుమార్ అన్నారు. శ్రీకాకుళంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి జిల్లా నుంచి విచ్చేసిన ప్రముఖులు, మేధావులు, లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ తరఫున రైతులకు సూచనలు, సలహాలు, మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు తదితర వాటిని చేపట్టనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం, 15వ తేదీన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని ఇంజనీర్ల దినోత్సవం, వినాయక చవితి పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తదాన శిబిరాలు నిర్వహణ తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు నటుకుల మోహన్, డాక్టర్ బాడాన దేవభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి పౌష్టికాహార వారోత్సవాలు


మాట్లాడుతున్న ఆర్జేడీ చిన్మయిదేవి

గార: సెప్టెంబర్ ఒకటి నుంచి జరగనున్న పౌష్టికాహార వారోత్సవాలను పక్కాగా నిర్వహించాలని ఐసీడీఎస్ ఆర్జేడీ జి.చిన్మయిదేవి అన్నారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్జేడీ బుధవారం జొన్నలపాడులో జరుగుతున్న సెక్టార్ సమావేశంలో పాల్గొన్నారు. వారోత్సవాల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ టీచర్లదేనన్నారు. రికార్డులు తనిఖీ చేసి పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు సూచనలు చేశారు. గర్భిణులు, బాలింతలకు టీహెచ్ఆర్ సరుకులు కచ్చితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతిమయి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.